క్లుప్తంగా

రిటైర్డ్ ఉద్యోగులను కొనసాగించొద్దని వినతి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను తిరిగి కొనసాగించవద్దని కోరుతూ బీఆర్‌ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో శనివారం ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మకు వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దేవపూ అశోక్, ముక్కెర్ల సతీష్ యాదవ్, పాండవుల భాస్కర్ గౌడ్, బండి వాసు, వాసం రమేష్, దండేబోయిన వీరేష్ యాదవ్, నర్సింగం పురుషోత్తం, కొన్యాల నర్సింహారెడ్డి, కంసాని స్వామి, పాండురాజు ఉప్పలయ్య, బండ రామస్వామి, భక్త కన్నప్ప, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధికి 'దివీస్' కృషి



సైన్స్ పరికరాలు పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

చౌటుప్పల్ : విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ కృషి చేస్తుందని దివీస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ అన్నారు. చౌటుప్పల్, నారాయణపురం, వలిగొండ, చిట్యాల మండలాల పరిధిలోని 56 ప్రభుత్వ పాఠశాలలకు శనివారం విజ్ఞానశాస్త్ర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు తమ వంతుగా సహకారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, దివీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

మోత్కూరు : విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని ఇన్‌స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పసల మరియన్న, ప్రిన్సిపాల్ విజయ, ఉపాధ్యాయులు సజ్జనం మనోహర్, పైళ్ల సురేందర్, ఆళ్ల సోమయ్య పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న 69వ స్కూల్ గ్రాంట్ ఫెడరేషన్ పాఠశాలల స్థాయి అండర్–14, అండర్–17 క్రీడా పోటీలను శనివారం ఎంఈఓ కొత్త మహదేవ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఇందిరాప్రియ, రవీందర్, రామాంజమ్మ, స్వప్న పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

మోటకొండూర్: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పీహెచ్‌సీ డాక్టర్ విజయ్ అన్నారు. శనివారం మండలంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మోజస్‌రాజ్, ఎంఎల్‌హెచ్‌పీ పార్వతమ్మ, అంజుమ్, సుభాషిని నిర్మల, అంజయ్య, వాణి, మహాలక్ష్మి, పద్మ, ప్రిన్సిపాల్ జ్యోతి, రమేష్, కృష్ణవేణి పాల్గొన్నారు.

షరతులు లేకుండా చేనేత రుణమాఫీ అమలు చేయాలి

మోత్కూరు : షరతులు లేకుండా చేనేత రుణమాఫీ అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జియో ట్యాగింగ్ కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఎలాంటి షరతులు లేకుండా నేతన్న భరోసా అమలు చేయాలన్నారు. సమావేశంలో చేనేత సంఘం నాయకులు జెల్ల నామ్‌దేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్‌లు ఉన్నారు.

భవిత కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

రాజాపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రూ. 9 లక్షలతో నిర్మించ తలపెట్టిన భవిత కేంద్రం భవన నిర్మాణ పనులకు శనివారం ఎంఈఓ చందా రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పూర్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్, రాజాపేట ప్రధానోపాధ్యాయులు రాజు, ఇంజనీర్ సహదేవ్, మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనురాధ డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, బందెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, కృష్ణ, దయానంద్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

అడ్డగూడూరు : మండల కేంద్రంలోనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ శేషగిరి రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పపల్లి మహేంద్రనాథ్, పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు , సత్యంగౌడ్, జనార్దన్ రెడ్డి, కుమారస్వామి, సైదులు, పరమేష్ , అయోధ్య, బాబు, నాగయ్య పాల్గొన్నారు.

రోడ్లు అధ్వానం.. ప్రయాణం నరకప్రాయం



గుంతలమయంగా మారిన మోత్కూరు - ముశిపట్ల రోడ్డు



మోత్కూరు పెద్ద చెరువు రోడ్డుపై ఏర్పడిన గుంతలు

మోత్కూరు : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. రోడ్లన్నీ గుంతలమయం కావడంతో చిన్నపాటి వర్షం కురిసిన గుంతల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. ప్రధానంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రం నుంచి రాజన్నగూడెం వరకు గల రోడ్డంతా పూర్తిగా ధ్వంసమై మట్టి రోడ్డును తలపిస్తోంది. మోత్కూరు పెద్ద చెరువు కట్టపై రోడ్డంతా గుంతలమయంగా మారింది. మోత్కూరు నుంచి ముశిపట్ల మీదుగా దత్తప్పగూడెం వరకు పంచాయతీరాజ్ బీటీ రోడ్డు కంకర తేలి అధ్వానంగా మారింది. ఆయా రోడ్లపై ప్రయాణించేందుకు వాహనదారులు జంకుతున్నారు. ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో రోడ్లపై ఏర్పడిన గుంతలు కన్పించక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

సమాజంలో ప్రతిఒక్కరికి సమాన హక్కులు

● కలెక్టర్ హనుమంత రావు



మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంత రావు

యాదగిరిగుట్ట రూరల్ : సమాజంలో ప్రతిఒక్కరికి సమాన హక్కులు ఉన్నాయని కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం మండలంలోని మాసాయిపేటలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ మనిషికి, సమాన హక్కులు, స్వేచ్ఛను అనుభవించేందుకు అవకాశం కల్పించే రోజే, సివిల్ రైట్స్ డే అన్నారు. గ్రామాల్లో అందరూ పిల్లలు విద్యను అభ్యసించే విధంగా చూడాలన్నారు. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. గౌరాయపల్లి గ్రామంలోని పల్లె దావాఖానాను ఆయన తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ నవీన్‌కుమార్, తహసీల్దార్ గణేష్ నాయక్, డీటీ సత్యనారాయణ, ఏవో సుధారాణి, బర్రె సుదర్శన్ పలువురు అధికారులు ఉన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ధర్నా చేపట్టనున్న స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ పాల్గొన్నారు.

ముసాయిదా ఓటరు జాబితాపై సమావేశాలు



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ బాలాజీ



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో పాల్గొన్న అధికారులు, వివిధ పార్టీల నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై శనివారం అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించి వారి నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీలో 27,497 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 13,733 పురుషులు, 13764 స్త్రీలు ఉన్నారని తెలిపారు. 192 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ మాజిద్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట : ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, వివిధపార్టీల నాయకులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పోచబోయిన మల్లేశం, బండ మధుకర్‌రెడ్డి, వనం అంజయ్యగర్దాసు విక్రం, పజల్‌బేగ్, నకిరేకంటి నరేందర్, బందెల అశోక్, మల్లేశం పాల్గొన్నారు.

తప్పులను సవరించాలని వినతి

ముసాయిదా ఓటరు జాబితాలోని తప్పులను సవరించాలని బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు పోచబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్‌లు కోరారు. జాబితాలలోని తప్పులను సవరించాలని కోరుతూ బీఆర్‌ఎస్‌పా ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పున్న వెంకటేశం, బండ శ్రీనివాస్‌రెడ్డి, కూనూరు ముత్తయ్య, ఆవుల శ్రీధర్, వీరస్వామి, ఎడ్ల రామచంద్రారెడ్డి, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో బాలాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి, సూపరింటెండెంట్ దయాకర్, అఖిలపక్షాల నాయకులు పొన్నబోయిన రమేష్, దీటి సందీప్, తీపిరెడ్డి సోమిరెడ్డి, గుండు వెంకటనర్సు, అన్నెపు వెంకట్, బొల్లు యాదగిరి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్ ఆధ్వర్యంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైసు రాజేష్, మాడోత్ శ్రీరాములు నాయక్, పోలగాని వెంకటేష్ గౌడ్, జూపల్లి భరత్, వినోద్ నాయక్, వైల శ్రీనివాస్ రెడ్డి, పర్యవేక్షకులు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

గుండాల : ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఎంపీడీవో పి.దేవేందర్‌రావు ఆధ్వర్యంలో శనివారం అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఎం.రాజు, జి.శ్రీనివాస్, ఎం.డి.ఖలీల్, బి.వెంకన్న, ఆవుల సాయితేజ, మోషా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ శంకరయ్య అధ్యక్షతన అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జోజి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సీపీఎం మండల అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ముసాయిదా ఓటరు జాబితాపై ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ ఇందిర అధ్యక్షతన అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, బొట్ల యాదయ్య, తండ కృష్ణ, అనంతుల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: ముసాయిదా ఓటర్ జాబితాపై ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీఓ అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాధవరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, బీఎస్పీ మండల అధ్యక్షుడు తగరం సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం అఖిలపక్ష పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రాములు నాయక్ , ఎంపీఓ పద్మావతి, సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, నాయకులు యాస లక్ష్మారెడ్డి, జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, బొబ్బల పద్మారెడ్డి, మజ్జిగ నరేష్, గోవర్దన్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పర్యవేక్షకుడు వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, వెంకటేష్, పరమేష్ యాదవ్, గిద్దె కరుణాకర్, మేకల శ్రీనివాస్ యాదవ్, కనకయ్య, పోతురాజు జహంగీర్ పాల్గొన్నారు .

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



భువనగిరి : రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్నం శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, మహేందర్ గుప్తా, అచ్చయ్య, యాదిరెడ్డి, వైజయంతి, కోటేష్, రామకృష్ణ, నర్సింహ రావు, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, మహమూద్, ఉడుత భాస్కర్, సతీష్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ శనివారం బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్డేమాన్ నరేందర్, మండల అధ్యక్షులు పూజారి కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శు లు సృజన్‌కుమార్‌గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు చాడ మంజుల, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, నాయకులు పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, మరాటి విజయలక్ష్మి, జినకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, శ్రీధర్ గౌడ్, తిరుమలేష్, వనం రేణుక, రమణ, టంగుటూరి వెంకన్న పాల్గొన్నారు.

తుర్కపల్లి : బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్య చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, ఆకుల సైదులు, చాంద్‌పాషా, రమేష్, శంకర్, కనకయ్య, రామచంద్రం, నర్సింహులు, మల్లేశం, భాస్కర్, నాగరాజు, భానుప్రసాద్ పాల్గొన్నారు.

బీబీనగర్: ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై రాహుల్ గాంధీ అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, సదానందంగౌడ్, శ్రీకాంత్, బాల్యాయక్, రవి, అఖిల్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లెకాడి బస్వయ్య, కిసాన్‌మోర్చజిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, రామకృష్ణ, రచ్చ సత్యనారాయ, విజయ్ చంద్రవాస్ , పాల్గొన్నారు.

గుండాల : ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ శనివారం బీజేపీ ఆధ్వర్యంలో రాహుగాంధీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు విజయ్‌రెడ్డి, చంద్రశేఖర్, సురేష్, కప్పరి నాగిరెడ్డి, మచ్చ వివాకర్‌రెడ్డి, మధన్‌మోహన్‌రెడ్డి, బండి యాదగిరి, సాయితేజ, నరేష్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్మికులకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి పని ప్రభుత్వాలే చేయాలని ఎదురు చూడకుండా ఎవరికివారు తమకు తోచిన విధంగా సామాజిక సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెల్మ శేఖర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, తహసీల్దార్ వీరాభాయి, మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధించాలి



వలిగొండ : మాట్లాడుతున్న ఎంపీడీఓ

అడ్డగూడూరు : విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధించాలని ఎంఈఓ సబితారెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన ఉపకరణాల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి, జీహెచ్ఎం రాజవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రవీందర్, వెంటేశ్వర్లు, సవిత, శ్రీదేవి, ఎల్‌డీఏ కాంత్రి పాల్గొన్నారు.

ప్రయోగాత్మక విద్యతో విద్యార్థులకు మేలు

రామన్నపేట : ప్రయోగాత్మక విద్యాబోధన విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జానీ అఫ్జన్ అన్నారు. శనివారం రామన్నపేటలో నిర్వహించిన టీఎల్ఎం మేళా ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎంపీడీఓ రాములు, ఎంఈఈఓ జ్యోతి, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు స్వామి, శేఖర్, శేషాచారి, రిసోర్స్ పర్సను పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

వలిగొండ : విద్యార్థులల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టీఎల్ఎం మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ సుంకోజు భాస్కర్, అకడమిక్ మానిటరింగ్ అధికారి జానీ అఫ్జన్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో ఎమ్మెల్యే మందుల సామేల్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూరారం నవీన్, నాయకులు చిన్న పిచ్చిరెడ్డి, పాముసుగుండ్ల రవి, మల్లయ్య, అవిలయ్య, లింగయ్య, లింగస్వామి, వి.పాండు, రాజమల్లు, జాల నరేష్, మాదిరెడి పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

గుండాల : మండలంలోని గంగాపురం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.దేవేందర్‌రావు, ఇన్‌చార్జ్ ఆర్ఐ సుమన్, అంగన్‌వాడీ టీచర్ యాదలక్ష్మి, అంజయ్య, ఎల్లయ్య, స్వామి, యాదగిరి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు

ఆత్మకూరు(ఎం): వినాయక శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని ఎస్‌హెచ్ఓ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

దుండగులను శిక్షించాలి

ఆలేరు : పట్టణంలోని పర్రె మైసమ్మ ప్రాంతంలో రైతు కందగడ్ల శ్రీను చెందిన వరి పంటకు గడ్డి మందు కొట్టిన దుండగులను శిక్షించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ .ఇక్బాల్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం నాయకులు గడ్డి మందు కొట్టిన వరి పంటను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు మొరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఆత్మకూరు(ఎం): ఇటీవల పీహెచ్‌డీ పట్టా పొందిన మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు మజ్జిగ లక్ష్మణ్, జెట్ట రవీందర్‌లను శనివారం నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాస మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



రామన్నపేట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. శనివారం మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ లాల్‌బహదూర్ శాస్త్రికి అందజేశారు. కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్, కూరెళ్ల నర్సింహాచారి, బోయిని అనంద్, హన్మంత్, జంపాల అండాలు, మీర్ ఖాజాఅలీ, విజయభాస్కర్, బాలరాజు, ఉపేందర్, సోములు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దయ్యాల నర్సింహ్మ, పల్లెర్ల అంజయ్య, ఎదునూరి మల్లేష్, అశోక్, మైసయ్య, ఎల్లయ్య, యాదగిరి, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, నాయకులు కందుకూరి నర్సింహ, మెతుకు అంజయ్య, కొంపెల్లి ముత్తమ్మ, గుండు లక్ష్మి, కొంపెల్లి గంగయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని పంతంగి గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు అంతటి అశోక్ డిమాండ్ చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రత్నం శ్రీకాంత్, సుర్జిత్, బాలనర్సింహ, రాములు, నక్క లింగస్వామి, రోడ్డ శివకుమార్, శ్రీకాంత్,బర్రె రాజుపెరియార్ పాల్గొన్నారు.

వలిగొండ : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాల్ రాజు అన్నారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ దశరథ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య, ముత్యాలు, సిర్పంగి స్వామి, సురేందర్, శ్రీనివాస్, కందడి సత్తిరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం కాంగ్రెస్, కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రోత్సహించాలి

చౌటుప్పల్ : ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రోత్సహించాలని మండల విద్యాధికారి ఎం.గురువారావు అన్నారు. కృత్రిమ అవయవాల తయారీ సంస్థ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాల నిర్ధారణకు ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను తల్లిదండ్రులు ప్రేమతో చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహిత విద్యా కో–ఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి , నారాయణపురం ఎంఈవో శ్రీనివాస్, మారయ్య, స్వరాజ్, యోగేష్, ప్రతాప్‌సింగ్, లింగా, భాస్కర్, నరేష్, రామచంద్రు, రజని, సుధామణి, జంగమ్మ, కమల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

భువనగిరిటౌన్ : పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లపై చర్చ జరిపి నిధులు విడుదల చేయాలన్నారు. సెప్టెంబర్ 2న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడిలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల రాహుల్, దరావత్ జగన్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి పుట్టల ఉదయ్, హిందు, రాణి పాల్గొన్నారు.

బావి పూడ్చిన వారిపై చర్య తీసుకోవాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామంలోని 274 సర్వే నం బర్‌లో గల వ్యవసాయబావిని పూడ్చి బాట వేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన దళిత, బీసీ వర్గానికి చెందిన పలువురు రైతులు శనివారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్‌ను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బాధిత రైతులు గూని బుచ్చయ్య, గూని దశరథ, శ్రీనివాస్, శంకరయ్య, ఉప్పునూతుల లక్ష్మమ్మ, పుల్లమ్మ, వెంకటమ్మ, మల్లేశ్, శంకరయ్య, ఉప్పునూతుల నర్సింహ, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి

భువనగిరిటౌన్ : దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి పట్టణంలోని కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ అధ్యక్షుడు కొండమడుగు నర్సింహ, వెంకటేష్ అశోక్, యాదగిరి, గంగయ్య, కంజర్ల అశోక్, నర్సింహ పాల్గొన్నారు.

వృద్ధులకు చేతికర్రలు పంపిణీ

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని దామెర గ్రామానికి చంఎదిన కాంగ్రెస్ సీనియర్ నేత బట్టపోతు రాములు వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. వృద్ధులకు చేతికర్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పునూతల నర్సింహ , కరుణ, విజయ్, వరుణ్, విక్రం, సరిపెల్లి యాదయ్య, శ్రీనివాస్, దిలీప్, రఘుపతి పాల్గొన్నారు.